# Pattu Jyothi

# పట్టుజ్యోతి

తెలుగు & ఇంగ్లీష్ మాస పత్రిక

Vol. 18, Issue No. 8 | E-mail : pattujyothi67@yahoo.com | February 2016

Postal Regn. No.H/SD/297/15-17 | Postal Regn. No.70432/1998 | Price : 50 Paisa


## కుల బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మనసులో మాట!

మన దేశ, రాష్ట్ర, నగర, గ్రామ రాజకీయాలు యువతీ యువకులకు ప్రాధాన్యమిస్తున్నాయి. వీరే దేశ ప్రగతికి మూల స్థంభాలు. మన సంఘాల కార్యవీరాలలో మన యువతీ యువకుల్ని చేర్చుకోవాలి. వారు సంఘ అభివృద్ధికి త్రికరణ శుద్ధిగా పనిచేసి ముందుకు నడిపించాలి.

మన సంఘ ఆశయాలు, కార్యక్రమాలు ప్రచారానికి పట్టుజ్యోతి పత్రికతో పాటు, ఈ-మెయిలులు సర్వీసు ఉపయోగించుకోవాలి. హైదరాబాద్ సంఘ కోశాధికారి, శ్రీ మాడుగుల హరి Pss Hyd Unit అనే పేరుతో ఫేస్‌బుక్ నడుపుచున్నారు. చాలమంది యువతీ యువకులు దీనిని ఉపయోగిస్తున్నారు. మన సంఘ అధ్యక్షులు శ్రీ జల్లేపల్లి మరళీధర్ గారు గతంలో ఒక వెబ్‌సైట్ ప్రారంభించారు. కారణాంతములచే అది నిలిచిపోయినది. త్వరలో ప్రారంభిచాలని కోరుచున్నాము.మన సంఘ ప్రగతి పథంలో పయనించడానికి అందరము త్రికరణ శుద్ధిగా కార్యక్రమాలు జరిపితే సాధ్యంకానిది ఉండదు. మీ అభిప్రాయాలు మాతో పంచుకోండి.

**– ఎ.ఎస్ మూర్తి : 9866552122**

## శ్రీకాకుళం

శ్రీకాకుళం జిల్లా పొందూరు, బొంతలకోడూరు, తామాడ, సురవరం, విజయ నగరం జిల్లాలో కొందపేట, గరిగిడి గ్రామాలలో పట్టుశాలి జాతీయులు సన్న ఖాదీ పరిశ్రమ పరిశ్రమలో జీవనం గడుపుచున్నారు.ఆంధ్ర సన్న ఖాది కార్మిక సంఘం పొందూరు, ఖాది గ్రామోద్యోగ సంఘం శ్రీకాకుళం వారు సహకారం అందిస్తున్నారు. తేది: 18-11-2015 గౌరవనీయులు కొల్లు రవింద్ర గారు, టెక్స్ టైల్స్ & హాండ్లూమ్స్ మంత్రి గారికి 12 కోర్కెలతో ఒక విన్నపం సమర్పించారు. మంంత్రి వర్యులు తగు చర్య తోసుకోగలమని చెప్పినారు.

**– అల్లంశెట్టి హరిబాబు, జిల్లా సంఘ కార్యదర్శి**

## శ్రీ భావన బుషి పండుగ

తేది.16/01/2016 న శ్రీకాకుళం జిల్లా మామిడిపల్లి గ్రామంలో ప్రతీ సంవత్సరం నిర్వహించినట్లే, ఈ సంవత్సరం కూడా శ్రీ భావన బుషి విగ్రహాన్ని మేళతాళాలతో తీసుకువచ్చి కులపెద్ద ఇంట్లో నిలిపారు. పట్టుశాలి పేరాంటాల్లందరూ శ్రీ భావన బుషి పూజలో పాల్గొనిరి. రాత్రి భజన కార్యక్రమములు నిర్వహించి, మేకువ జామున శ్రీ భావన బుషి విగ్రహాన్ని నిమజ్జనము చేసిరి.

**– కొండేటి అప్పారావు**

## రాజాంలో చీరల పంపిణీ

రాజం సంఘ అధ్యక్షులు శ్రీ అల్లంశెట్టి భాస్కర రావు గారి అధ్వర్యంలో ప్రతీ సంవత్సరం వలె ఈ సంవత్సరము కూడా సంక్రాంతి ముందు రోజు (బోగి)న పొగిరి, సురవరం, మామిడిపల్లి, గుళ్ళ సీతారామపురం, డోలపేట, రాజాం, కంచరాం, బోడ్డాం, మారేడుబాకలలో పేద పట్టుశాలి మహిళలకు చీరల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమములో శ్రీ అల్లంశెట్టి భాస్కర రావు, శ్రీ జల్లేపల్లి జగదీశ్వరరావు, విల్సన్, శ్రీనివాసరావులు పాల్గొనిరి.

**– అల్లంశెట్టి భాస్కర రావు**

## మామిడిపల్లిలో సర్వసభ్య సమావేశం

తేది. 15/01/2016 న సంక్రాంతి నాడు మామడిపల్లి పట్టుశాలి కుల బందువుల సర్వసభ్య సమావేశం శ్రీ సాదు సత్యనారాయణ గారి ఇంటినందు జరిగినది. ఈ సమావేశంనకు శ్రీ కొండేటి బసవరాజు గారు, (ఆంధ్ర రాష్ట్ర సంఘ కార్యదర్శి) గారు అధ్యక్షత వహించిరి. జూన్, 2015 న జరిగిన అగ్ని ప్రమాదంలో మన కులస్తుల యొక్క రెండు ఇండ్లు కాలిపోయినవి. తక్షణ కర్తవ్యంగా వారికి ఆహారదాన్యంలను అందజేసిరి. గత సంవత్సరం యొక్క ఆదాయ, వ్యయాలను, సంఘ కార్యదర్శి శ్రీ కొండేటి సాంబ మూర్తి గారు సంఘ సభ్యులకు వివరించారు మరియు సుమారు రూ. 20,000/- ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉందని తెలిపారు. వచ్చే సంవత్సరంలో చేయవలసిన కార్యక్రమము గురించి చర్చించిన తరువాత సమావేశం విజయవంతంగా ముగిసినది.

**– సాదు సత్యనారాయణ, అధ్యక్షులు**

## 72వ శ్రీరామ సప్తాహ మహోత్సవం

మానవ జన్మ దుర్లభము, మనము పరికించుచున్న ప్రాణకోటిలో మానవత్వమే ఉత్కృష్టమైనదనుటలో సందేహము లేదు. అట్టి జన్మ అనేక జన్మముల పుణ్యములచే లభించినది. దీనిని సార్ధక మొనర్చుకొని సుఖభోగములు పొందవలెనన్నను. భవబంధములు బావుకొన వలెనన్నను భగవదనుగ్రహము ఆవశ్యము. మనబోటి సంసార మగ్నులకు భగవదనుగ్రహముబడయుటకు భగవాన్నమకీర్తనను మించిన ఉపాయము లేదు. ఈ విషయమును గ్రహించిన రామభక్త మండలివారు శ్రీమన్నారయణుడు లోకోద్దరణకై నిగ్రహ నిష్ట పరిపాలనార్థము శ్రీ రామచంద్ర ప్రభువుగా అవతరించిన పరమపావన పుణ్య దినమున "శ్రీరామ భజన సప్తాహ కార్యక్రమమును" యాధాపూర్వకముగా స్వస్తిశ్రీ మన్మధనామ సంవత్సర చైత్ర శుద్ద నవమి 28-03-2015వ తేది శనివారము ఉ॥ 10-00 గం॥లకు

ప్రారంభించి 04-04-2015 వ తేది శనివారము మధ్యాహ్నం 12-00 గం॥ల వరకు శ్రీ శమీనారాయణ స్వామి దేవాలయం నందు జరిపించుచున్నాము. కావున భాగవతులెల్లరు యాథాశక్తిగా ధన, ధాన్య వస్తు పదార్థములను విరాళమొసంగి, ప్రతి రోజు ఉదయం గీతా, విష్ణు సహస్రనామ, సుందర కాండాది పారాయణలందు. మధ్యాహ్నం సాయంకాలములందు మహానైవేద్య మంగళహారతులందు పాల్గొని సప్తాహమును విజయవంతముగా జరిపించి భగవత్కటాక్షమునకు పాత్రులగుదురని కోరుచున్నము.

**- శ్రీ రామ సప్తాహ భక్త మండలి, శ్రీ శమీనారాయణస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి, శ్రీ శమీనారాయణస్వామి యువజన భక్త మండలి. ధర్మవరం - 515 671.**

## శ్రీ గజనాణ్య పట్టుసాలె సంఘం, ధర్మవరం

ధర్మవరం శ్రీ గజనాణ్య పట్టుసాలె సంఘం క్రొత్త కమిటీ వివరాలు:

1. ప్రెసిడెంట్ : శ్రీ జి.వి. ప్రసాదు - 94405 66085
2. వైస్ ప్రెసిడెంట్:శ్రీ జి.ఆర్. శంకు నారాయణ-92468 67995
3. సెక్రెటరీ : శ్రీ డి. పార్థసారధి - 94901 22086
4. జాయింట్ సెక్రెటరీ : శ్రీ కె. వెంకటేశ్ - 91606 48464
5. ట్రెజరర్ : శ్రీ ఆర్. మాధవ - 98666 21178

పై కమిట A.P. Regd. Society Act. ప్రకారం 31, ఆగస్టు, 2015 తేది అయినది. నం. 75 of 2015 వివరాలు పై కమిటికి తెలువకోరుచున్నాము.

- సెక్రెటరీ

## మాటే మంత్రం - దేవుడి జోలికి పోకండి

రావణసంహారం తరువాత రాముడు తిరిగి అయోధ్యకు వచ్చి రాజ్యపాలన చేస్తున్న సమయంలో ఒక రోజు పెద్దలందరూ పరివేష్ఠించివున్న రాజసభలోకి ఒక కుక్క కుంటుకుంటూ వచ్చి, తన కాలిమీదుగా సేనాధిపతి రాథాన్ని పోనిచ్చి తనను ప్రమాదానికి గురుచేశాడని ఫిర్యాదు చేసింది. తక్షణమే విచారణ జరపాల్సిందిగా రాముడు హనుమంతుడిని ఆదేశించాడు. హనుమంతుడు సంఘటన జరిగిన స్థలానికి వెళ్ళి విచారణ ప్రారంభించాడు. రాచకార్యం మీద తొందరగా వెళ్తున్నాననీ, వీధికి అడ్డంగా పడుకొని వున్న కుక్కకు ఎంత అదిలించినా లేవలేదనీ, అప్పటికి రథాన్ని పక్కకు మళ్ళించే తీసుకువెళ్ళాననీ, అయినా ప్రమాదం తప్పలేదని సేనాధిపతి విచారం వ్యక్తం చేశాడు. 'అనారోగ్య కారణంగా లేవలేని పరిస్థితుల్లో కళ్ళు మూతలు పడుతూ తాను నిస్సహాయ స్థితిలో వీధిన పడి వున్నాననీ, సేనాధిపతికి నిజంగా తనమీద కనికరం వుంటే ఒక్క క్షణం రథం మీద నుంచి కిందకు దిగి తనను పక్కకు జరిపి వెళ్ళి వుండేవాడనీ, అలా జరగలేదనీ ' కుక్క వాపోయింది.

హనుమంతుడు ఇద్దరి వాదనలూ విని, 'పొరపాటు ఎలా జరిగినా పొరపాటే. కుక్కకు పరిహారం కింద సేనాధిపతి వేయి బంగారు నాణేలు చెల్లించాలి' అని తీర్పు చెప్పాడు. కుక్కకి తీర్పు నచ్చలేదు. తిన్నగా అది మళ్ళీ రాములవారి దగ్గరకు వెళ్ళి జరిగినదంతా చెప్పింది. ఆయన అంతా విని కుక్క కాలు పూర్తిగా నయమయ్యే వరకు సేనాధిపతే దగ్గరుండి స్వయంగా సేవలందిచాలనీ, దాని ఆలనా పాలపా ఆయనే చూసుకోవాలనీ తీర్పు చెప్పాడు.

దాంతో కుక్క సంతృప్తి చెందలేదు. 'ఇదేమి తీర్పు! ఇదేమి రాజ్యం? జీవలోకాన్ని రక్షించడమే నీ పని అనీ, ఎవరినీ ధర్మం తప్పనివ్వమనీ, నీ ఇల్లాలు సీతాదేవి శ్రీ మహాలక్ష్మి అంశ అని, శ్రీ మహావిష్ణువు అవతారమే నువ్వనీ, మీ ఇద్దరూ చంద్రుడంతటి చల్లని వాళ్ళనీ, అందరూ అనుకుంటుంటే నా కర్మ మేమిటి ఇలా కాలింది! నాకీ భాదేమిటి?" అని కొంచెం తీవ్రంగానే అంది.

శ్రీరాముడు విన్నాడు. కోపగించుకోలేదు. కుక్కను అనునయిస్తూ ' ఏమి చేస్తే నీకు సంతోషం కలుగుతుందో చెప్పు. సేనాధిపతికి ఉరిశిక్ష వెస్తాను. సరేనా' అని అడిగాడు. 'అదేమంత శిక్ష?' అని కుక్క మూతి విరిచింది. రాముడు విస్తుబోయాడు. ఆ తరువాత కొంచెం తేరుకుని 'ఉరిశిక్షకు మించిన శిక్షేముంది? ఉంటే అది నువ్వే విధించు. నేను అమలు చేస్తాను' అన్నాడు.

'నిజంగానా! అయితే అయోధ్యనగర శివారులో వున్న దేవాలయానికి మీ సేనాధిపతికి తక్షణమే ధర్మకర్తగా నియమించండి' అని కుక్క అభ్యర్థించింది. రాముడు అలగే చేశాడు. కాని కుక్క అలా ఎందుకు కోరిందో అర్థం కాలేదు. కుక్కనే అడిగాడు. అది చెప్పింది. "మహాప్రభూ! గత జన్మలో నేను అదే ఆయలయానికి ధరర్మకర్తగా వున్నను. నా దేవుడుకి ఏనాడూ ధూప దీప నైవేద్యాలకు లోటు రానివ్వలేదు. నిత్య పూజలు నిర్విఘ్నంగా జరిగేవి. ఉత్సవాలకు, ఉరేగింపలకు అసలు కొదువే వుండేది కాదు. దేవుడి మాన్యం దేవుడుకే! దాతలు ఇచ్చిన భూరి విరాళాలన్నీ దేవుడికే! ఇంత చేసిన నాకీ కుక్క జన్మ తప్పింది కాదు. ఎందుకో తెలుసా? దేవుడికి దీపారాధన చేసేటప్పుడు చేతి వేళ్ళకు నూనె అంటేది. ఆ నూనె గోడలకు రాస్తే గోడలకు మరకలవుతాయని తలకు రాసుకునే వాడిని. దేవుడి నూనె నెత్తికి రాసుకున్నందుకు ఇప్పుడీ నీచమైన బతుకు బతుకుతున్నాను. మీ సేనాధిపతి ఆలయ ధర్మకర్తగా నాకన్నా పెద్ద తప్పు చేయకపోడు. నాకన్నా హీనమైన జన్మ ఎత్తకపోడు. నా కక్ష అలా తీరుతుంది' అంది.

చూసారా... అదీ కథ.

'ఏదో ఒకటి దొరక్కపోతుందా అనే ఆశతో ఎవరనీ సేవించకు. గుడి మాన్యాలను వ్యవసాయం చేయకు. దుర్మార్గులతో స్నేహం చేయకు. అడువుల్లోకి ఒంటరిగా వెళ్ళకు.' అని స్పష్టంగా చెప్పాడు సుమతీశతకకర్త బద్దెన. దేవుడి పొలాలను సాగు చేయగా వచ్చిన పంటలో ఎంతో కొంత సొంతానికి వాడుకుంటే ఆ పాపఫలాన్ని అనుభవించాల్సివుందనీ, కనుక అసలు దేవుడి మాన్యమే సాగుచేయొద్దనీ ఖచ్చితంగా చెప్పాడు. ఇంతటైనా తెలివి తెచ్చుకోండి. ఆలయాలు భక్తి విశ్వాసాలకు నిలయాలు. ధర్మపోషణా కేంద్రాలు.

ధర్మకర్తలను నియమించేటప్పుడు వారి చరిత్రను, సేవానిరతిని, ధర్మనిరతని, త్యాగనిరతిని పరిగణలోకి తీసుకోవలసి వుంటుంది. సచ్చీలురనే ధర్మకర్తలుగా నియమించాలి.

**- ప్రయోగ రామకృష్ణ**

## AKHILA BHARATH PATTUSALI SAMKSHEMA SANGHAM, HYDERABAD

The Executive Body meeting of the A.B.P.S.S. was held on 24rd January, 2016, at Hotel Parklane, Secunderabad under the chairmanship of Mr. Jallepalli Muralidhara Rao, President. All the Executive Members of Srikakulam, Dharmavaram, Chirala and Hyderabad were attended the meeting. Mr. Jallepalli Muralidhara Rao explained of the Pattusali Sanghams in the country are not doing activities actively to our community and we should take necessary steps to make them more actively. Mr. Allamsetti Kesavarao, General Secretary explained all the activities done during the period by APBSS and submitted the income and expenditure account to the Executive Body. He informed to all the members the Annual General Body Meeting of ABPSS will be held in the month of May/June 2016 and requested to all sanghams to come forward to conduct the AGM with the financial assistance of ABPSS. Mr. Pallem Venugopal, Vice President requested the chair to conduct the executive meetings in regular intervals and make it convenient to all the Executive members to participate in the meeting and also requested to send the notice for meeting in advance by post in addition to the electronic notice/S.M.S.

He expressed his willingness to conduct the AGM of ABPSS at Dharmavaram subject to the approval of the Executive Body of the Dharmavaram Sangham. Mr. A. Haribabu, Executive Member from Srikakulam explained the various activities taken up by their Sangham and also explained about the Bhavan Rushi Trust details to all the members and also expressed their willingness to conduct AGM. All the Members attended from Chirala, Dharma varam and Hyderabad were explained their activities to the members. Sri. A. Satyanarayana Murty, Ex-President of ABPSS has explained about the patujyothi and requested all the members to send their news regularly to make it success and also requested to the chair to make necessary arrangements to participate other executive members from Karnataka, Tamilnadu and Bangalore. The Meeting was concluded with the vote of Thanks by Sri. A. Hari Babu.

**-Chief Editor.**

## VIVAHA PARICHAYA VEDIKA

**WANTED BRIDE GROOM:**

**1. Kum. MADHURI S,** Father's Name: (Middinti) Satyanarayana, Mother's Name: Shobha S, Date of Birth 21-08-1990, Time: 05.22A.M, Place of Birth: Bangalore, Education : B.E. (CSE), Occupation : Softare Engineer, Star: Makha (3rd Padam), Raasi: Simha, Gothram: Moudhgalya Maharshi, Contact No: 9964442286.

**2. Kum. PUSPA VALLI KATARI,** Father's Name: Srinivas, Mother's Name: Seetha Date of Birth: 20/06/1991, Star: Hasta, Education: BE ( Electronics), Occupation: Tata Communications, Chennai. Contact Numbers: 044-42167771, 9003181214.

**3. Kum. MAHALAKSHMI,** Date of Birth: 19-06-1988, Star: Makha, (1st Padham), Qualification: MCA, Occupation: Cognizant, Chennai. Contact: Deendayal -9444772829.

WANTED BRIDE:

**4. Danda.Satya Pratap (Balu),** Father Name: Danda. Satya Rao(Head master), Mother Name: Danda. Satya Bharathi(Eng Lit), DOB: 24-05-1990 @ 11 PM, Rohini Nakshatram(Pradhama padam), Vrushabha Rasi (Kumbha Lagnam), Place: Ponduru, Conact: #: 9441180619.

## YOGA AND MEDITATION

The Bhagavatam says that real religion must be ahaitukJand apratihata: without selfish motivation and without any impediment. If we can practice such a system of religious principles, then we'll find that we are happy in all respects. Otherwise there is no possibility of happiness. Sa vai pumsam paro dharmo yato bhaktir adhoksaje. One of God's names is Adhoksaja Adhoksaja means "one who conquers all materialistic attempts to be seen." Aksaja means "direct perception by experimental knowledge," and adhah means "unreachable." We cannot , understand God by experimental knowledge. No. We have to learn ? of Him in a different way—by submissive aural reception^ ;; transcendental sound and by the rendering of transcendental loving service. Then we can understand God.

Date of Publishing : 14-02-16
Date of Posting : 15-02-16


So, a religious principle is perfect if it teaches us how to develop our love for the Godhead. But our love must be without selfish motive. If I say, "I love God because He supplies me very nice things for my sense gratification," that is not love. Real love is without any selfish motive (ahaituki). We must simply think, "God is great; GO* is my father. It is my duty to love Him." That's all. No exchange Oh, God gives me my daily bread; therefore I love God." gives daily bread even to the animals—the cats and dogs. God i father of everyone, and He supplies food to everyone. appreciating God because He gives me bread—that is not love.

without motive. I must think, "Even if God does not supply me daily bread, I'll love Him." This is real love. As Caitanya Mahaprabhu says, aslisya va pada-ratam pinastu mam adarsanan marma-hatarh karotu va: "0 Lord, You may embrace me, or You may trample me down with Your feet. Or You may never come before me, so that! become brokenhearted without seeing You. Still, I love You." This is pure love of God. When we come to this stage of loving God, then we'll find ourselves full of pleasure. Just as God is full of pleasure, we'll also be full of pleasure. This is perfection.

**- Swami Prabhupada**

## APPEAL

We appeal to all the community members to give donations generously to our Sangham to do more activities. The donations can be made by DD / Cheque in favour of **AKHILA BHARATHA PATTUSALI SAMKSHEMA SANGHAM** payable at Hyderabad to the following address: ABPSS, G-4, Diamond Towers, S.D.Road, Secunderabad - 500003




**Postal Regn. No.H/SD/297/15-17** **RNI Regn. No.70432/1998**

**Owned Printed & Published by J. MURALIDHARA RAO, President For AKILA BHARATA PATTUSALI SANKSHEMA SANGAM**
**Designed and Printed by at RAMESH GRAPHICS, R.P. Road, Secunderabad - 500 003.**
**Chief Editor : CA A. KESAVA RAO, Cell : 9849062077**

**BOOK-POST**

From :
**PATTU JYOTHI**
G-5, Diamond Towers, S.D. Road,
Beside Belson Taj Hotel,
Secunderabad - 500 003.
Ph : 040 - 27815222